# మహిళలకు బతుకమ్మ చీరెల పంపిణీ



ఖానాపూర్‌రూరల్ : (ఆర్) బావపూర్‌లో బతుకమ్మ చీరెలు అందిస్తున్న సర్పంచ్ మల్లేశ్



ఖానాపూర్ : మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న చైర్మన్ రాజేందర్, కౌన్సిలర్ సంకీర్తన



దస్తురాబాద్ : బుట్టాపూర్ లో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్, నాయకులు

ఖానాపూర్, అక్టోబర్ 6 : రెండోవార్డు శివాజీ నగర్‌కాలనీలో ప్రభుత్వం మంజూరు చేసిన బతుకమ్మ చీరెలను మహిళలకు కౌన్సిలర్ కారింగుల సంకీర్తనతో కలిసి చైర్మన్ అంకం రాజేందర్ పంపిణీ చేశారు. ప్రభుత్వం ఆడపడుచులకు అండగా ఉంటున్నదని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలతో పాటు ఉంటూ ప్రతి యేటా బతుకమ్మ పండుగకు చీరెలను అందిస్తున్నదని చైర్మన్ పేర్కొన్నారు. పీసీఎస్ వైస్ చైర్మన్ కరిపె శ్రీనివాస్, కారింగుల సుమన్, మహిళలు పాల్గొన్నారు.

**ఖానాపూర్ మండలంలో..**

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 6 : పలు గ్రామాలతో పాటు (ఆర్) బావపూర్‌లో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ప్రతి మహిళా బతుకమ్మ చీరెలను అందుకోవాలని సర్పంచ్ ఎరకేరి మల్లేశ్ తెలిపారు. గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్, అక్టోబర్ 6 : బుట్టాపూర్, మున్యాల, భూత్కూర్ గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరెలను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ చీరెల పంపిణీ దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. ఎంపీటీసీ దుర్గం సునీతా రాజలింగం, సర్పంచ్‌లు బాదం నిరోష లక్ష్మీ రాజం, మారాజు పోశవ్వ సత్తన్న, దుర్గం శంకర్, పంచాయతీ కార్యదర్శులు, వీవోఏలు సురేశ్, కవిత, బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు జయలక్ష్మి, అంజలి,నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



సూర్జపూర్ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారాన్ని అందిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

# విద్యార్థుల సౌలభ్యం కోసమే బ్రేక్‌ఫాస్ట్

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 6 : విద్యార్థుల సౌలభ్యం కోసమే బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని సర్కారు చేపట్టిందని ఎంపీపీ మోహిద్ పేర్కొన్నారు. ఖానాపూర్ మండలం సూర్జపూర్ ఎస్సీ కాలనీ లోని ప్రభుత్వ పాఠశాలలో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం పూట విద్యార్థులకు ఆకలి బాధలు తీర్చేందుకే సర్కారు ఈ పథకాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు అల్పాహారాన్ని ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. సర్పంచ్ చెప్పాల అనురాధ, నాయకులు ఆకుల వెంకగౌడ్, పుప్పాల గజేందర్, గాజుల గంగన్న, ఎంఈవో మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న విజయ్

బైంసా, అక్టోబర్ 6 : బైంసాలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో విధులు నిర్వహిస్తున్న విజయ్ అనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నిజాయితీ చాటుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. ముథోల్‌లోని కోలిగల్లీకి చెందిన వినయ్ అనే వ్యక్తి బైంసాలోని ప్రభుత్వ ఏరియా దవాఖానకు వచ్చాడు. అయితే తనవద్ద ఉన్న రూ. 4 వేలను పోగొట్టుకున్నాడు. అక్కడే విధులు నిర్వర్తిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి విజయ్‌కి నగదు దొరికింది. నగదు వివరాలు తెలుసుకొని వినయ్‌కి అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు. పలువురు విజయ్ ని అభినందించారు.

# లాభాదాయక పంటలపై దృష్టి సారించాలి



వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలిస్తున్న రైతులు

పెంబి, అక్టోబర్ 6: రైతులు లాభాదాయక పంటలపై సాగుపై దృష్టి సారించాలని ఏడీఏ సుజాత సూచించారు. నీతి ఆయోగ్ అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంకు పెంబి మండలం ఎంపికైంది. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వ వ్యవసాయ అనుబంధ శాఖలు, ప్రైవేట్ కంపెనీలు, ఎన్జీవోల భాగస్వామ్యంతో వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ, పనిముట్లను ప్రదర్శించారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిర్పూర్ పేపర్ మిల్లు వారి సహకారంతో 100 మంది రైతులకు ఉచితంగా భూసార పరీక్షలు చేయించి కార్డులను అందజేశారు. ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఏవో ఆసం రవి, హార్టికల్చర్ హెవో మౌనిక, పశువైద్యాధికారి విజయ్, ఏపీఎం గంగారెడ్డి, వైస్ ఎంపీపీపి గంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ టీకాజీ, మ్యాక్స్ సోసైటీ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, సర్పంచ్‌లు సుధాకర్, తానాజీ, ఏఈవోలు గంగాజళ, రాజ్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణుల సంరక్షణకు కృషి చేయాలి

పెంబి, అక్టోబర్ 6 : వన్య ప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఆర్వో ప్రతాప్ నాయక్ పేర్కొన్నారు. వన్య ప్రాణి వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో అటవీ శాఖ అధికారులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎఫ్ఎస్‌వో రవీందర్, ఎఫ్‌బీవోలు పాల్గొన్నారు.

**గండిగోపాల్‌పూర్‌లో..**

కడెం, అక్టోబర్ 6 : ఉడుంపూర్ పంచాయతీ పరిధిలోని గండిగోపాల్‌పూర్ గ్రామంలో ప్రజలకు అటవీ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో శంకర్ మాట్లాడుతూ జంతువుల సంరక్షణ, వాటి వల్ల మానవాళికి కలిగే పలు ఉపయోగాలను వివరించారు. డిప్యూటీ రేంజ్ అధికారి ప్రకాశ్, ఎఫ్ఎస్వో లచ్చిరాం, సర్పంచ్ కుర్ర లక్ష్మి, తదితరులున్నారు.

అవగాహన కల్పిస్తున్న అటవీ అధికారులు



# యువత క్రీడల్లో రాణించాలి

కడెం, అక్టోబర్ 6 : యువత క్రీడల్లో రాణించాలని ఎంపీపీ అంథోని అలెగ్జాండర్ పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో 28 పంచాయతీలకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం బతుకమ్మ చీరెలను ఐకేపీ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. అక్కడే పలు గ్రామాలకు మంజూరైన చేప పిల్లలను పంపిణీ చేశారు. మండలానికి వచ్చిన బతుకమ్మ చీరెలను ఐకేపీ సిబ్బంది, సర్పంచ్‌లతో కలిసి అందజేశారు. కడెంకు చెందిన దీటి శివకుమార్, దీటి సాయిచరణ్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించడంతో వారిని సన్మానించారు. తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ఉపేందర్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు రఫీక్ హైమద్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గొల్ల వేణుగోపాల్, ఆత్మ చైర్మన్ కానూరి సతీశ్, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



కడెం: క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న ఎంపీపీ, అధికారులు

**మున్యాలలో..**

దస్తురాబాద్, అక్టోబర్ 6 : యువత క్రీడల్లో రాణించాలని మున్యాల గ్రామ సర్పంచ్ దుర్గం శంకర్ పేర్కొన్నారు. మున్యాల పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం క్రీడా సామగ్రిని యువతకు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఎంపీటీసీ దుర్గం సునీతారాజలింగం, కార్యదర్శి రాజేశ్వరి ఉన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



దస్తురాబాద్ : అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు

దస్తురాబాద్, అక్టోబర్ 6 : బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. దస్తురాబాద్, మున్యాల, మల్లాపూర్ గోండుగూడెం(జీ)లో అభివృద్ధి పనులకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు భూమి పూజ చేశారు. జడ్పీటీసీ శారదా శ్రీనివాస్, వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, ఎంపీటీసీ దుర్గం సునీతా రాజలింగం, సర్పంచ్‌లు నిమ్మతోట రాజమణి శివయ్య, దుర్గం శంకర్, సీదర్ల భూమేశ్,ఉప సర్పంచ్ వర్ధెల్లి గోపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, అర్గుల రాజనర్సయ్య, విలాస్, శంకర్ గౌడ్, బొమ్మెన గోపి, సుధాకర్, రమేశ్, కమలాకర్ గౌడ్, బద్రీ, భూమేశ్ పాల్గొన్నారు.

**వకీల్‌నగర్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ**

కడెం, అక్టోబర్ 6 : మండలంలోని కన్నాపూర్ పంచాయతీ పరిధిలోని వకీల్‌నగర్ గ్రామానికి వెళ్లే రహదారికి శుక్రవారం స్థానిక సర్పంచ్‌తో కలిసి ఎంపీపీ అలెగ్జాండర్ భూమిపూజ చేశారు. రూ. కోటి73 లక్షలలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. సర్పంచ్ నరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మంచినీళ్ల వనిత, పంచాయతీ కార్యదర్శి భూమే శ్, మాజీ ఉపసర్పంచ్ బైరి గంగారాజం, నాయకులు తక్కళ్ల సత్యనారాయణ, గట్ల నల్లగొండ, పడిగెల రాజనర్సయ్య తదితరులున్నారు.

**పాత తర్లపాడులో..**

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 6 : ఖానాపూర్ మండలంలోని పాత తర్లపాడు గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులతో డ్రైనేజీ నిర్మాణం, అంగన్‌వాడీ స్కూల్ భవన నిర్మాణం, హైమస్ట్ లైట్లు భూమి పూజ చేశారు. నాయకులు పడిగెల శేఖర్, బొంత భూమన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.